మొదటి పేజీ తరువాయిలు

అభివృద్ధి చెందిన దేశంగా గుర్తించాలంటే అత్యంత ఆయుధాలు, సాయుధ బలగాలు అవసరం

పెంచవచ్చన్నారు. మనదేశం అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దబడాలంటే భార్య సాయుధ బలగాలకు అత్యంత ఆధునిక ఆయుధాలను, సామాగ్రిని అందించాల్సిన అవసరముందని అందుకు మనవద్ద ఉన్న ఆర్థిక వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. దీనికోసం అవసరమున్న సేవలకు అందుబాటులో ఉన్న వనరుల మధ్య బ్యాలన్స్ కుదరాలని అన్నారు. ఎప్పటికప్పుడు మార్కెట్లోని ఆయుధాలపై అధ్యయనం చేయడానికి అకౌంట్స్ శాఖలో ఒక స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఇంతకాలం డీఏడీ పారదర్శకమైన, సమర్థవంతమైన ఆర్థిక వ్యవస్థ ద్వారా దేశ రక్షణ సామర్థ్యాన్ని పెంచిన విధానం అద్భుతమని, ఏదైనా వ్యవస్థలో అకౌంటింగ్ అనేది చాలా కీలకమైనదని రక్షణ అకౌంట్ విభాగం న్యాయబద్ధమైన రీతిలో అవసరాన్ని బట్టి వనరులను సమకూర్చుకోవాలని అన్నారు. వీలయితే సాంకేతికంగా ముందడుగు వేసే విధంగా ఐఐఎం, ఐసీఏఐ వంటి సంస్థలతో చేతులు కలపాలని తద్వారా డీఏడీ ఆర్థిక మేధస్సు పెరుగుతుందని అన్నారు.

చేసిన పాపాలకు చంద్రబాబు శిక్ష అనుభవించక తప్పదు

పేర్ని నాని ప్రశ్నించారు. "లోకేష్‌కు దమ్ముంటే చంద్రబాబు అక్రమాస్తుల మీద విచారణకు సిద్ధమవ్వాలి. చంద్రబాబు అధికారం చేపట్టిన నాటి నుంచి విచారణ చేద్దాం. సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా?. చంద్రబాబుపై ఉన్న కేసులన్నింటిపైనా ఎందుకు స్టే తెచ్చుకున్నారు. బాబు ఇంతకాలం స్టేలు తెచ్చుకుని బతికాడు. యావజ్జీవ ఖైదు తప్పదనే స్టేలు తెచ్చుకున్నారు. కోర్టుల్లో చంద్రబాబు నిజాయితీ నిరూపించుకోవాలి" అంటూ పేర్ని నాని హితవు పలికారు. చంద్రబాబు అరెస్ట్‌పై హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై స్పందించిన పేర్ని నాని.. ఎన్టీఆర్‌కు బాబు చేసిందే కేసీఆర్‌కు హరీష్ చేస్తాడు. ఈ అల్లుళ్ల గిల్లుడు సంగతి అందరికీ తెలిసిందే అంటూ వ్యాఖ్యానించారు.

అభ్యర్థుల నేర చరిత్రను.. పత్రికా ప్రకటనల్లో వెల్లడించాలి

అక్కడ పర్యటించింది. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసింది. ఎన్నికల సమయంలో సరిహద్దు రాష్ట్రాల నుంచి మద్యం, నగదు సరఫరాపై భద్రతా సిబ్బంది గట్టి నిఘా ఉంచాలని ఎన్నికల సంఘం రాజస్థాన్ అధికారులను ఆదేశించింది. ఇదిలాఉంటే, అక్టోబర్ 3 నుంచి ఈసీ బృందం తెలంగాణలోనూ పర్యటించనుంది.

ఎవరితోనూ పొత్తులు ఉండవు

నిర్మూలించడానికి రిజర్వేషన్‌ను ప్రతిపాదికగా తీసుకోకూడదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఇక రాష్ట్రంలో యథేచ్ఛగా సాగుతున్న బుల్‌డోజర్ యాక్షన్లపై ఆమె స్పందిస్తూ ఒక వ్యక్తి దోషి అని నిరూపితం కాక ముందే ఈ చర్యలకు పాల్పడుతున్నారు. పైగా ఆ వ్యక్తి చేసిన తప్పుకు ఆ కుటుంబాన్ని శిక్షిస్తున్నారు. ఇది ఏ మాత్రం ఆమోదించదగినది కాదని పూర్తి ప్రజా వ్యతిరేక విధానమని అన్నారు.

చంద్రబాబు అవినీతి వెలుగులోకి వచ్చింది గోరంతే

రూ.80 కోట్లు ఇవ్వాలి. ఇందులో రూ.70 కోట్లు తినేశారు. కళాశాల యజమాన్యాన్ని అడిగితే వీటి విలువ రెండు కోట్లు కూడా కావని స్పష్టం చేశారు. పరికరాలకు సంబంధించి ఇన్వాయిస్ ఉండాలి అందులో ధర కూడా పొందుపరచాలి. రూ.10 కోట్లు కూడా ఇచ్చినట్లు రుజువు చేస్తే నేను రాజకీయాల నుంచి వైదొలుగుతా" అంటూ మంత్రి సవాల్ విసిరారు. "నిన్న కంచాలు.. గరిటలు మోగించి హడావిడి చేశారు. నిరుద్యోగుల కంచాల్లో పెట్టాల్సిన అన్నన్ని టీడీపీ నేతలు తినేశారు. అక్రమంగా అవినీతి చేశారు.. అందుకే సక్రమంగా చంద్రబాబును అరెస్టు చేశారు. ఇక్కడ ఉత్తర కుమార ప్రగల్భాలు పలికిన లోకేష్ ఢిల్లీకి వెళ్లి కూర్చున్నాడు. అక్కడ లోకేష్‌కు ఏమి చేయాలో అర్థం కావడం లేదు" అంటూ మంత్రి కాకాణి ఎద్దేవా చేశారు.

'స్వచ్ఛతాహి సేవా'లో చీపురుపట్టిన ప్రధాని మోడీ

మంత్రులు అమిత్‌షా, అనురాగ్ ఠాకూర్ తదితరులతోపాటు బీజేపీ శ్రేణులు ఈ కార్యక్రమంలో భాగమయ్యాయి. కేంద్ర గృహనిర్మాణ , పట్టణ వ్యవహారాల శాఖ ప్రకారం దేశ వ్యాప్తంగా 9.20 లక్షలకు పైగా ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. గుజరాత్ లోని అహ్మదాబాద్‌లో శ్రమదాన్ ఫర్ క్లీనెస్ కార్యక్రమంలో హోం మంత్రి అమిత్‌షా పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. ఢిల్లీలో జరిగిన స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో బీజేపీ చీఫ్ జేపీ నడ్డా పాల్గొని చీపురుపట్టి చెత్తను ఊడ్చేశారు.

రూ.300 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో ఈ డ్రగ్ విలువ రూ. 300 కోట్లు ఉంటుందని జమ్మూ జోన్ అదనపు డీజీపీ ముఖేష్ సింగ్ తెలిపారు. ఈ కేసులో ఇద్దరు పంజాబ్ వాసుల్ని అరెస్ట్ చేశారు. నిందితులపై నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్‌స్టెన్సెస్ చట్టం కింద కేసులు పెట్టినట్లు బనిహాల్ పోలీసులు వెల్లడించారు. రాంబన్ పోలీసులు ఇప్పటికే పెద్ద సంఖ్యలో డ్రగ్ పెడ్లర్లు, స్మగ్లర్లపై కేసులు నమోదు చేసింది. తాజాగా ఈ కేసులో అరెస్టైన స్మగ్లర్లని జలంధర్ కి చెందిన సరబ్‌జీత్ సింగ్, ఫగ్వారాకు చెంది హనీ బస్రాగా గుర్తించారు. వాహనంపై భాగంలో మూడు కిలోలు, లగేజీలో 27 కిలోల డ్రగ్స్ ఉన్నాయని, వాటిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. హైగ్రేడ్ కొకైక్ ని సరిహద్దు దాటించి ఉత్తర కాశ్మీర్ నుంచి పంజాబ్ తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'తెలంగాణ ప్రభుత్వం కారు స్టీరింగ్ ఎవరి చేతిలో ఉందో మీకు తెలుసు. తెలంగాణ ప్రభుత్వాన్ని ఎవరు నడుపుతున్నారో అందరికీ తెలుసు. తెలంగాణ అభివృద్ధిని రెండు కుటుంబ పార్టీలు అడ్డుకుంటున్నాయి. కరప్షన్, కమీషన్ ఈ రెండు పార్టీల సిద్ధాంతం. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఈరోజు రాత్రి నిద్రపట్టదు. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థను కుటుంబవ్యవస్థగా మార్చేశారు. పెద్ద పోస్టుల్లో కుటుంబ సభ్యులుంటారు.. తమ అవసరాల కోసమే కొందరు బయటి వ్యక్తులు ఉంటారు. పార్టీ అధ్యక్షుడి నుంచి అన్ని పదవుల్లోనూ కుటుంబ సభ్యులే ఉంటారు. తెలంగాణలో రోజురోజుకు బీజేపీ పట్ల ఆదరణ పెరుగుతోంది. మోదీ హామీ ఇస్తే నెరవేరుతుందనే నమ్మకం తెలంగాణ ప్రజల్లో ఉంది. కలిసికట్టుగా తెలంగాణను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్దాం. బీజేపీ మాత్రం సామాన్యుల కోసం ఆలోచిస్తుంది. పాలమూరు ప్రజలకు అభివాదం చేస్తున్నాను. ఇవాళ స్వచ్ఛతా కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నాం. నేడు తెలంగాణలో రూ.13,500 కోట్ల విలువైన పనులను ప్రారంభించుకున్నాం. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశాను. తెలంగాణ రాష్ట్రం బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకుంటోంది. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. చెప్పింది చేసే ప్రభుత్వమే తెలంగాణకు కావాలి. తెలంగాణ అవినీతి రహిత పాలన కావాలి. పారదర్శక ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. నాలుగేళ్ల కాలంలో ప్రజలు బీజేపీని బలోపేతం చేశారు. అబద్ధాలు, వాగ్దానాలు కాదు.. క్షేత్రస్థాయిలో పనులు తెలంగాణకు కావాలి. రాష్ట్ర ప్రజల బ్రతుకులు బాగుపడేందుకు బీజేపీ కట్టుబడి ఉంది. తెలంగాణకు 9 ఏళ్లలో లక్ష కోట్ల నిధులిచ్చాం. 2014కు ముందు కేవలం 2,500 కి.మీ నేషనల్ హైవేలున్నాయి. మా ప్రభుత్వం వచ్చాక తెలంగాణలో తొమ్మిదేళ్లలో 2,500 కి.మీల జాతీయ రహదారులు నిర్మించాం. పేదలకు గ్యాస్, ఇళ్లు ఉచితంగా ఇస్తున్నాం. ప్రతీ గ్రామం, పల్లు నుంచి పట్టణాలకు వచ్చేందుకు రోడ్లు వేశాం. 2014కు ముందు కాంగ్రెస్ హయాంలో రూ.3400 కోట్లతో ధాన్యాన్ని కొనుగోలు చేశాం. రైతుల పథకాల పేరుతో తెలంగాణ ప్రభుత్వం దోచుకుంటోంది. సాగునీటి కాలువల పేరుతో? తెలంగాణ ప్రభుత్వం గొప్పలకు పోతోంది. కానీ.. ఆ కాలువల్లో అసలు నీరు ఉండదు. తెలంగాణ ప్రభుత్వం రైతులను మభ్యపెడుతోంది. అన్నదాతను మేము ఎప్పుడూ గౌరవిస్తాం. రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం అందిస్తున్నాం. రైతుల కోసం రామగుండ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీని తెరిపించాం. రుణమాఫీ పేరుతలో తెలంగాణ ప్రభుత్వం రైతులను మోసం చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదు. పసుపు రైతుల సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉంది. పసుపు బోర్డు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. పసుపు బోర్డుతో ఎంతో మేలు జరుగుతుంది. పసుపు ఎగుమతి గతంలో పోలిస్తే రెట్టింపు అయ్యింది. తెలంగాణలో మా ప్రభుత్వం లేకపోయినా.. ఇక్కడి రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాం. రాణిరుద్రమ దేవి వంటి ధీరవనితలు పుట్టిన గడ్డ తెలంగాణ. చారిత్రాత్మక మహిళా బిల్లును ఆమోదించుకున్నాం. దేశాభివృద్ధికి మహిళా శక్తి కావాలి. మహిళా శక్తికి నా హృదయపూర్వక అభినందనలు. ఢిల్లీలో ఓ సోదరుడు ఉన్నాడనే నమ్మకాన్ని తెలంగాణ సోదరీమణులకు కల్పించేందుకు ప్రయత్నం. మహిళల జీవితాన్ని మెరుగుపర్చేందుకు ఎన్నో చర్యలు చేపట్టాం' అని కామెంట్స్ చేశారు.

ఏపీలో రికార్డు స్థాయిలో జీఎస్టీ ఆదాయం

(మొదటి పేజీ తరువాయి)

వసూళ్లు- 1,62,712 కోట్ల రూపాయలు. 2023 ఇదే సెప్టెంబర్‌తో పోల్చుకుంటే ఈ సంఖ్య 10 శాతం అధికం. ఇందులో సీజీఎస్టీ వాటా 29,818 కోట్ల రూపాయలు. ఎస్‌జీఎస్టీ- 37,657 కోట్ల రూపాయలు, ఐజీఎస్టీ- 83,623 కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి. దిగుమతి చేసుకున్న వస్తువులపై విధించిన జీఎస్టీ వల్ల వచ్చిన ఆదాయం 41,145 కోట్ల రూపాయలను ఇందులోనే విలీనం చేశారు. ఇక సెస్ రూపంలో అందిన మొత్తం 11,613 కోట్ల రూపాయలు. దిగుమతి చేసుకున్న వస్తువులపై వసూలు చేస్తోన్న సెస్ వల్ల 881 కోట్ల రూపాయల మొత్తాన్ని కూడా ఇందులోనే కలిపారు.ఏపీలో జీఎస్టీ వసూళ్లు మరోసారి పెరిగాయి. ఈ పెరుగుదల 17 శాతంగా నమోదైంది. గత ఏడాది సెప్టెంబర్‌లో ఏపీలో నమోదైన జీఎస్టీ వసూళ్లు 3,132 కోట్ల రూపాయలు.. కాగా ఇప్పుడు ఈ సంఖ్య 3,658 కోట్ల రూపాయలుగా నమోదైంది. తెలంగాణతో పోల్చుకుంటే ఇది తక్కువే. తెలంగాణలో పెరిగిన జీఎస్టీ వసూళ్లు 33 శాతంగా నమోదైంది. ప్రతి నెలా 3,000-3,500 కోట్ల రూపాయలకు ఏ మాత్రం తగ్గట్లేదు ఏపీలో నమోదవుతున్న జీఎస్టీ కలెక్షన్లు. ఈ విషయంలో పెద్ద రాష్ట్రాలతో పోటీ పడుతోంది. రాష్ట్రాలవారీగా చూసుకుంటే.. జమ్మూకాశ్మీర్-రూ.563 కోట్లు, హిమాచల్ ప్రదేశ్-రూ.784 కోట్లు, పంజాబ్-రూ.1,866 కోట్లు, చండీగఢ్-రూ.219 కోట్ల రూపాయల ఆదాయం అందింది.ఉత్తరాఖండ్-రూ.1,392 కోట్లు, హర్యానా-రూ.8,009 కోట్ల రూపాయల వసూళ్లను సాధించాయి. ఢిల్లీ-4,849 కోట్లు, రాజస్థాన్-3,869 కోట్లుగా నమోదయ్యాయి. ఉత్తర ప్రదేశ్-రూ.7,844 కోట్లు, బిహార్-రూ.1,397 కోట్లు, సిక్కిం-రూ.315 కోట్లు, అరుణాచల్ ప్రదేశ్-రూ.81 కోట్లు, నాగాలాండ్-రూ.52 కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి. మణిపూర్-రూ.56 కోట్లు, మిజోరం-రూ.27 కోట్లు, త్రిపుర-రూ.73 కోట్లు, మేఘాలయ-రూ.165 కోట్లు, అస్సాం-రూ.1,175 కోట్లు, పశ్చిమబెంగాల్-రూ.4,940 కోట్లు, జార?ండ్-రూ.2,623 కోట్లు, ఒడిశా-4,249 కోట్లుగా రికార్డయ్యాయి. ఛత్తీస్‌గఢ్-2,684, మధ్యప్రదేశ్-రూ.3,118 కోట్ల రూపాయలు.డయ్యూ డామన్/దాద్రానగర్ హవేలీ-రూ.350 కోట్లు, గుజరాత్-10,129 కోట్లు రికార్డయ్యాయి. మహారాష్ట్ర-రూ.25,137 కోట్లు, కర్ణాటక-రూ.11,693 కోట్లు, గోవా-రూ.497 కోట్లు, కేరళ-రూ.2,505 కోట్లు, తెలంగాణ- రూ.5,226 కోట్లు, తమిళనాడు-రూ.10,481 కోట్లు, పుదుచ్చేరి-రూ.197 కోట్లు, అండమాన్ నికోబార్-రూ.23 కోట్ల రూపాయల మేర జీఎస్టీ కలెక్షన్లు నమోదైనట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

పోలీస్ ప్రజా ఫిర్యాదులు పరిష్కార కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

. **ఒంగోలు, అక్టోబర్ 1 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రతి సోమవారం ప్రకాశం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే పోలీస్ ప్రజా ఫిర్యాదులు పరిష్కార కార్యక్రమాన్ని (స్పందన) తేది.02.10.2023 (సోమవారం) న తాత్కాలికంగా రద్దు చేసినట్లు ప్రకాశం జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతి" సందర్భంగా ఈ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి దూర ప్రాంతాల నుంచి ఎవరు రావద్దని జిల్లా ఎస్పీ కోరారు.

పరిశుభ్రమైన నగరం ఆరోగ్యకరమైన జీవితానికి నాంది

జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణువర్ధన్

విజయవాడ, అక్టోబర్ 1 (నేటి మనదేశమ్ ప్రతినిధి): రాష్ట్రంలోనే ప్రసిద్ధ నగరంగా అభివృద్ధి చెందుతున్న విజయవాడ నగరాన్ని పరిశుభ్రత లో మోడల్ నగరంగా నిలిపేందుకు కృషి చేద్దామని ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్, శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ అన్నారు. గార్బేజ్ ఫ్రీ ఇండియాగా తీర్చిదిద్దటంలో భాగంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ పరిసర ప్రాంతంలో రైల్వే ట్రాక్ వెంబడి ఉన్న అపరిశుభ్ర చెత్తను నగరపాలక, ఆర్టీసీ, రైల్వే ఉద్యోగులతో పాటు పలువురు స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలతో జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణు, నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్ ఆదివారం ఒకరోజు ఒక గంట శ్రమదాన కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు మాట్లాడుతూ గత 15 రోజులుగా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో ప్రతిరోజు పలు కార్యక్రమాలను నిర్వహించుకొని అమలు చేశామన్నారు. గార్బేజ్ ఫ్రీ ఇండియాలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశమంతా, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్వచ్ఛతాహి సేవ లో నేడు ఒకరోజు ఒక గంట పాటు అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామాన్ని చెత్తరహిత ప్రాంతంగా రూపొందించేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుధ్య కార్యక్రమాలకు అవసరమైన నిధులను సత్వరమే అందిస్తోందన్నారు. ప్రధానంగా ఖాళీ స్థలాలలో నీరు నిల్వ ఉండకుండా చూడటం, ప్రతిరోజు పారిశుధ్య సిబ్బంది ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించడం ద్వారా ప్రజల్లో కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే అవగాహన కూడా పెరిగిందన్నారు. గాలి ద్వారా సంక్రమించే వ్యాధులను నిరోధించడంలో పరిశుభ్ర వాతావరణం ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. కాలుష్య రహిత వాతావరణంలో జీవించడం ద్వారా చాలా వ్యాధులను మనం నియంత్రించుకోవచ్చన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో ఆరోగ్యకర జీవన విధానానికి పరిసర ప్రాంతాలు కూడా ఆహ్లాదకరంగా ఉండాలనే అవగాహన పెరగడం శుభ పరిణామమన్నారు. క్లాప్ కార్యక్రమం తో పాటు చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసి సాధ్యమైనంత వరకు ఎక్కడ చెత్త నిలువ లేకుండా పర్య వేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో ఉత్తమ సేవల అందించే పట్టణ, గ్రామాలలో పారిశుధ్య కార్మికులకు అవార్డులతో సత్కరించి ప్రోత్సహిస్తున్నామన్నారు. కనెక్ట్ ఆంధ్ర మూడు నాలుగు సంవత్సరాల వయస్సు గల పదివేల మొక్కలను అందించిందని వాటిని నగరంలో నాటి పచ్చదనాన్ని పెంపొంది స్తామని కలెక్టర్ ఢిల్లీ రావు అన్నారు. ప్లానింగ్ బోర్డు చైర్మన్,శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో నగరానికి వస్తున్న పర్యాటకుల సంఖ్య పెరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడ నగరాన్ని దేశంలోనే అత్యంత పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని ప్రతి పట్టణాన్ని ఇదే తరహాలో పరిశుభ్రత విషయంలో అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో పరిశుభ్రత పట్ల ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక చర్యలు తీసుకుందన్నారు. ఇందులో ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ ఎంతో కష్టసాధ్యమైనప్పటికీ ప్రభుత్వం ఈ విషయంలో సఫలీకృతమైందన్నారు. నగరంలో సైతం కాలువల పరిశుభ్రత విషయంలో కఠిన చర్యలు తీసుకున్నామన్నారు. అలాగే కాలువగట్ల సుందరీకరణ, డివైడర్ మధ్యలో మొక్కల పెంపకం వంటి విషయాలలో ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో ఎల్లప్పుడూ ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల వారూ ఇక్కడ నివసిస్తున్నారని గుర్తు చేశారు. వివిధ కారణాలతో నగరానికి వస్తున్న వ్యాపారులు, పర్యాటకుల నుంచి కూడా పరిశుభ్రత, ఆహ్లాదకర వాతావరణం, కాలుష్య నివారణ, పరిశుభ్రమైన గాలి వంటి అంశాలలో ప్రభుత్వం అభిప్రాయాలు సేకరిస్తోందన్నారు. స్మార్ట్ సిటీ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న పురస్కారాలలో విజయవాడ నగరాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో మన విజయవాడ నగరం దేశంలోనే అత్యంత సుందరమైన నగరాల జాబితాలో మొదటి స్థానం సాధిస్తుందని శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ అన్నారు నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్ మాట్లాడుతూ విజయవాడ నగరాన్ని ఆహ్లాదకర పర్యాటక ప్రాంతంగా రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం ఎంతో విలువైనద న్నారు. ప్రధానంగా నిధుల విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. నగర పౌరులు కూడా నగర పరిశుభ్రత విషయంలో ఎంతో సహకరిస్తున్నారని వివరించారు. ఇటీవల కాలంలో నగరంలో ప్రవహిస్తున్న కాలువలను శుభ్రం చేయడంతో పాటు తిరిగి అవి కలుషితం కాకుండా కూడా నగరపాలక సంస్థ ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందన్నారు. నగర ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బందికి అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కనెక్ట్ ఆంధ్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.శివశంకర్, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్లు కె.వి.సత్యవతి, కె. శకుంతల, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి. రత్నావళి, చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, హార్టికల్చర్ ఏడి సిహెచ్ శ్రీనివాసులు పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వివిధ శాఖల ఉద్యోగులు ఎ పి ఎస్ ఆర్ టి సి,రైల్వే నగర పాలక సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

వృద్ధ ఓటర్లను యువ ఓటర్లు స్ఫూర్తిగా తీసుకుని

ఓటరుగా నమోదు కావాలి

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఢిల్లీ రావు

విజయవాడ, అక్టోబర్ 1 (నేటి మనదేశమ్ ప్రతినిధి): వృద్ధ ఓటర్లను యువ ఓటర్లు స్ఫూర్తిగా తీసుకుని ఓటరుగా నమోదు కావాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఢిల్లీ రావు అన్నారు.అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ సందర్భంగా భారత్ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆదివారం నగరంలోని కలెక్టరేట్లో 80 సంవత్సరాలు పైబడి ఓటర్లైన బట్టు చిట్టమ్మ ,వి వెంకటేశ్వరరావు జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ఎస్ సాంబయ్య, కే శేషారత్నం, ఎల్ నాగరత్నం లను జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ వీరిని ఆదర్శంగా తీసుకొని 18 సంవత్సరాలు నిండిన యువత ఓటర్లుగా నమోదు కావాలన్నారు. జిల్లాలో సంక్షిప్త ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నవంబర్ నెలలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ ప్రచురించడం జరుగుతుందన్నారు. జాబితాను పరిశీలించుకుని తమ ఓటు ఏ పోలింగ్ కేంద్ర పరిధిలో ఉన్నదో పరిశీలించుకోవచ్చునని అలాగే 18 సంవత్సరాలు నిండిన యువత నూతన ఓటరుగా నమోదు కావాలని కలెక్టర్ ఢిల్లీ రావు విజ్ఞప్తి చేశారు.

సన్మాన కార్యక్రమంలో నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ స్వప్నల్ దినకర్ పుట్కర్, ఇన్చార్జి డిఆర్ఓ జి వెంకటేశ్వర్లు, ఎలక్షన్ డీటీలు రాజేశ్వరి, సురేష్ దరియా వెంకటరెడ్డి ఉన్నారు.

నేడు స్పందన గ్రీవెన్స్ రద్దు

విజయవాడ, అక్టోబర్ 1 (నేటి మనదేశమ్ ప్రతినిధి): ఈనెల అక్టోబర్ 2న (నేడు) సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ సెలవు దినం కావడం వలన జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే స్పందన గ్రీవెన్స్ ను రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించి జిల్లా కేంద్రానికి రావద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

పవన్ వారాహి యాత్రకు టీడీపీ మద్ధతు

నందమూరి బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు

విజయవాడ, అక్టోబర్ 1 (నేటి మనదేశమ్ ప్రతినిధి): పవన్ కల్యాణ్ నేటినుంచి చేపట్టబోయే వారాహి యాత్రలో టీడీపీ శ్రేణులు పాల్గొనాలని ఆ పార్టీ పిలుపునిచ్చింది. నంద్యాల ఆర్కే ఫంక్షన్ హాలులో టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీ భేటీ అయ్యింది. యాక్షన్ కమిటీ సమావేశంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జూమ్ ద్వారా పాల్గొన్నారు. ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, సీనియర్ నేతలు అయ్యన్న పాత్రుడు, బాలకృష్ణతో పాటు కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. చంద్రబాబును అరెస్టు చేసిన చోటు నుంచే తమకు జరిగిన అన్యాయాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలని యాక్షన్ కమిటీ భావిస్తోంది. దాంతో పాటు జనసేన లీడర్లు, కేడర్‌తో ఎలా సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలి అనేదానిపై చర్చించారు.భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన బాలకృష్ణ తప్పు చేయనప్పుడు దేవుడికి కూడా భయపడాల్సిన అవసరం లేదన్నారు. కేసులు, జైళ్లకు వైసీపీ నేతలే భయపడుతారని అన్నారు. ఏ ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేశారని ఆరోపించారు. ఆయనపై స్కిల్ కేసును రాజకీయ కక్షతోనే పెట్టారని బాలకృష్ణ అన్నారు. చంద్రబాబును వైసీపీ నేతలు ఏమీ చేయలేరని అన్నారు. వైసీపీకి ఇవే చివరి ఎన్నికలుగా పేర్కొన్నారు. అటు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదివారంనాటి నుంచి చేపడుతున్న నాలుగో విడత 'వారాహి' యాత్రకు పూర్తిగా మద్దతు ప్రకటించారు. కాగా చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మృతి చెందిన 97 మంది కుటుంబాలను చంద్రబాబు జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత స్వయంగా కలిసి పరామర్శిస్తారని ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చం నాయుడు నాయుడు తెలిపారు. టిడిపి %--% జనసేన ఆధ్వర్యంలో ఉమ్మడి కార్యాచరణ కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రేపటి నుంచి నాలుగు రోజుల పాటు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరిగే వారాహి యాత్రలో టిడిపి శ్రేణులు పాల్గొని గట్టి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. రెండవ తేదీ చంద్రబాబు అరెస్ట్ నిరసిస్తూ వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాలు చేస్తామని వెల్లడించారు. ఇంటిలో లైట్లు ఆఫ్ చేసి బయటికి వచ్చి కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. కేసులు, అరెస్టులకు టిడిపి కార్యకర్తలు ఎవరు భయపడవద్దని.. ఈ పోరాటాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామన్నారు. పొలిటికల్ యాక్షన్ కమిటీలో తీసుకున్న నిర్ణయాల మేరకు కార్యక్రమాలు చేస్తామన్నారు. చంద్రబాబు అరెస్టు వెనుక ఎవరు ఉన్నారు ఎవరు మద్దతు ఇచ్చారు అనేది రానున్న రోజుల్లో తేలుస్తాయని వ్యాఖ్యానించారు.

మేం టీడీపీతో కలిసి పోటీ చేస్తాం

సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విజయవాడ, అక్టోబర్ 1 (నేటి మనదేశమ్ ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, సీపీఐ మాత్రమే క్లారిటీతో ఉన్నాయి.. మేం తెలుగుదేశం పార్టీతో కలిసి రాష్ట్రంలో పోటీ చేస్తాం అని ప్రకటించారు సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ.. వైసీపీ కేంద్రంలో భారతీయ జనతా పార్టీతో కలిసి పని చేస్తోంది.. రాష్ట్రంలో ఒంటరిగా పోటీ చేస్తుందని ఆరోపించిన ఆయన.. అందుకే తాము వైసీపీకి వ్యతిరేకంగా పనిచేస్తామని ప్రకటించారు.. ఇక, గౌతం అదానీకి గ్రీన్ ఛానెల్ వెల్కం చెప్పడం దురదృష్టకరం అన్నారు రామకృష్ణ.. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో 1400 ఎకరాల భూమిని అమ్మడానికి అమిత్ గుప్తాకు అప్పజెప్పారని విమర్శలు గుప్పించారు. 1400 ఎకరాలు దక్కించుకోడానికే సీఎం వైఎస్ జగన్‌తో అదానీ భేటీ జరిగిందని ఆరోపించారు.

IndoStar Home Finance Private Limited INDOSTAR

Regd. Office: - Unit No. 305, 3rd Floor, Wing 2/E, Corporate Avenue, Andheri- Ghatkopar Link Road, Chakala, Andheri (East), Mumbai – 400093

CIN : U65990MH2016PTC271587 **Tel:** +91 22 45107701

Email: connect@indostarhfc.com; **Website:** www.indostarhfc.com

నోటీసు

పేరా 93 మాస్టర్ ఆదేశాలు - నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ - హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (రిజర్వ్‌బ్యాంక్) ఆదేశాలు, 2021 ప్రకారం, ఇందుమూలముగా తెలియచేయుట యేమనగా మా కంపెనీ ఆఫీసు ప్రస్తుతం ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, డోరు నెం. 3-13-27, 2వ అంతస్తు, శ్రీరామ కుసుమ ప్లాజా, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ మెట్ల పైన, పాత బస్టాండ్ దగ్గర, జువ్వలపాలెం రోడ్డు, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534202 దగ్గర పనిచేయుచున్నది. ఈ ఆఫీసు **31వ తేది డిసెంబర్ 2023**న, వ్యాపార వేళలు ముగిసే సమయం నుంచి మూసివేయబడును. మీకు యేవిధమైన సహాయము కావలసినచో, మీరు పైన పేర్కొనబడిన మార్చిన అడ్రసులో విచారించవచ్చును లేక ఇ-మెయిల్ ద్వారా **connect@indostarhfc.com** కు సంప్రదించవచ్చును.

ఈ నోటీసును కంపెనీ వెబ్‌సైట్ **(www.indostarhfc.com)** లో కూడ చూడవచ్చును.

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరవున,
సం/-
నిధి నదాని,
కంపెనీ సెక్రటరీ

తేది: 30-09-2023